“ఖుర్’ఆన్ పఠిస్తూ ఉండండి. ఎవరి చేతిలోనైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలున్నాయో ఆయన సాక్షిగా (చెబుతున్నాను), తమ (కాళ్ళ) కు కట్టివేసిన తాళ్ళ బంధనాల నుండి తప్పించుకునే ఒంటెల మాదిరిగా, ఖుర్’ఆన్ మీ జ్ఞాపకం (మెమొరీ) లో నుండి జారిపోతుంది”

అబూ మూసా అల్ అషారీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు: “ఖుర్’ఆన్ పఠిస్తూ ఉండండి. ఎవరి చేతిలోనైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణాలున్నాయో ఆయన సాక్షిగా (చెబుతున్నాను), తమ (కాళ్ళ)
కు కట్టివేసిన తాళ్ళ బంధనాల నుండి తప్పించుకునే ఒంటెల మాదిరిగా, ఖుర్’ఆన్ మీ
జ్ఞాపకం (మెమొరీ) లో నుండి జారిపోతుంది”. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖుర్ఆన్ ను కంఠస్థము చేయమని, అలా చేసి హృదయములో (జ్ఞాపకములో) భద్రపరుచుకున్న ఖుర్ఆన్ ను మరిచిపోకుండా ఉండుటకు గానూ దానిని క్రమం తప్పకుండా పఠిస్తూ ఉండాలని ఆదేశిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాణం చేసి మరీ ధృవీకరిస్తున్నారు – ఏవిధంగానైతే ముందరి కాళ్ళను తాడుతో కట్టి వేసి ఉన్న ఒంటె, ఆ బంధం వదులుకాగానే అతి వేగంగా పారిపోతుందో, ఆ విధంగా ఖుర్’ఆన్ కూడా (పఠిస్తూ ఉండకపోతే) హృదయం నుండి జారిపోతుంది. అతడు ఆ తాడును పట్టుకుని ఉంటే అది ఉండిపోతుంది, వదిలివేస్తే అది పారిపోతుంది, అంటే అతడు దానిని కోల్పోతాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/5907